teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 291 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 2 మార్చి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విద్యార్థులకు సీఎం రేవంత్‌రెడ్డి శుభవార్త

### ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏటీసీ

**కార్మిక శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచన**

హైదరాబాద్, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్తను అందించారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఏటీసీ ఉండాలని సీఎం స్పష్టం చేశారు. కార్మిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి

మిగతా 2 లో



ఈ నెల 12న ప్రారంభంకానున్న తెలంగాణ

## బడ్జెట్ సమావేశాలు

### సభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్



హైదరాబాద్, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్ ): ఈ నెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం


మిగతా 2 లో




# కొలిక్కిరాని విభజన సమస్యలు..!

## పదేళ్లు దాటినా స్పష్టత కరువు

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయని చెప్పవచ్చు. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి.




తెలంగాణ బ్యూరో, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళ్లలో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్ధితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి

మిగతా 2 లో



## ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

జిల్లా కలెక్టర్లకు పంచాయతీరాజ్ కార్యదర్శి ఆదేశాలు

02



02

## బెనిఫిట్ షోలు, ప్రీమియర్, స్పెషల్ షోలపై హైకోర్టు ఆదేశాలు

స్పెషల్ షోల నిర్వహణకు అనుమతిలేదని స్పష్టం



## కఠినమైన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలం

ప్రభుత్వానికి ఆదాయం పెంచగలం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): కఠినమైన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని

మిగతా 2 లో



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ చేసిన కాంగ్రెస్

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారంటు నిర్ణయం

హైదరాబాద్, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్ ): పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో

కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో

## సీఎం కీలక వ్యాఖ్యలు

### సీఎం రేవంత్ వాఖ్యలకు కేటీర్ సెటైర్లు

గాంధీ భవన్ వేదికగా శుక్రవారం జరిగిన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. నేతలంతా మంచి ఉంటే బహిరంగంగా చెప్పాలి. చెడు ఉంటే చెవిలో చెప్పాలి. కానీ దీనికి అందరూ భిన్నంగా చెడును మైకుల్లో చెబుతున్నారు. మంచిని చెవిలో చెబుతున్నారని సొంత నేతలపై మండిపడ్డారు. ఇక నుంచి ఎవరూ అలా ప్రవర్తించకూడదని అన్నారు.



హైదరాబాద్, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్ ): తాజాగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కేటీఆర్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి త్వరలో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయని సంచలన ప్రకటన చేశారు. దీనికి బీఆర్ఎస్

మిగతా 2 లో

డిగ్రీలో సిలబస్ మార్పుకు సిద్ధమైన

## ఉన్నత విద్యామండలి

### ఉపాధికి అనుగుణంగా చేంజ్ చేయాలని నిర్ణయం

తెలంగాణ బ్యూరో, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): డిగ్రీలో సిలబస్ మార్చేందుకు ఉన్నత విద్యామండలి సిద్ధమైంది. ఉపాధికి అనుగుణంగా చేంజ్ చేయాలని డెసిషన్ తీసుకున్నది. దీని కోసం ప్రత్యేకంగా ఆయా యూనివర్శిటీలు, నిపుణులతో కమిటీలు వేసి పలు దఫాలుగా చర్చించింది. ప్రస్తుతం ఆయా కోర్సులు చేసిన స్టూడెంట్స్ తాము నేర్చుకున్న


మిగతా 2 లో

## ప్యాసింజర్ - కండక్టర్ మధ్య చిల్లర గొడవలకు స్వస్తి

### ప్రతి సిటీ బస్సులో క్యూ ఆర్ కోడ్ స్కానర్

### సిటీ ఆర్టీసీ బస్సుల్లో ఆన్లైన్ టికెటింగ్ విధానం

తెలంగాణ బ్యూరో, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): భారతదేశాన్ని న్యూ ఇండియా, డిజిటల్ ఇండియాగా మార్చడానికి ఇది చాలా ముఖ్యమైన సాధనం. ఇప్పటికే జనాలు ఈ యూపీఐ చెల్లింపు విధానానికి అలవాటు పడ్డారు. దీన్ని దృష్టిలో పెట్టుకున్న



మిగతా 2 లో

## మహిళా సాధికారత కోసం కొత్త కార్యక్రమాలు

ఇతర రాష్ట్రాల్లో సంక్షేమ విధానాల అధ్యయనం కోసం కమిటీ ఏర్పాటుకు నిర్ణయం



హైదరాబాద్, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): మహిళా సాధికారత కోసం కొత్త కార్యక్రమాలు, ఇతర రాష్ట్రాల మహిళా సంక్షేమ విధానాల అధ్యయనం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని

మిగతా 2 లో



## మహిళ సాధికారత దిశగా ప్రభుత్వ పాలన సాగుతోంది

### టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్


హైదరాబాద్, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): మహిళ సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో

మిగతా 2 లో

# కొలిక్కిరాని విభజన సమస్యలు..!

మొదటి పేజీ తరువాయి

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడిరది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల పంచాయితీ విరీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్దాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించుకోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరీ,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫలమయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించు కుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల విరీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్‌ఎంబీ, జీఆర్‌ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలి పోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డవిరీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకా ల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుం దంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి. కెఆర్‌ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాథం పెరుగు తూనే ఉంది.. కృష్ణా నదిలో నీళ్లు తక్కు వ, దానివిరీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. ఎగువున ఉన్న కర్నాటక అనేక ప్రాజెక్టులు కట్టడం వల్ల చుక్కనీరు రాని దుస్థితి ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టు ల్లో నిండిన తరవాత అధిక వర్షాలు వచ్చినప్పుడే దిగువకు నీరు విడు దల చేస్తున్నారు. ఈ విషయంలో కర్నాటక జలదోపిడీ చేస్తున్నా కేం ద్రం నిలదీయలేక పోతోంది. ఇకపోతే గోదావరి నదిలో నీళ్లు ఎ క్కువ.. కట్టిన ప్రాజెక్టులు తక్కువ. పోలవరం చేపట్టినా అది పూర్తి కాలేదు. తెలంగాణలో కాళేశ్వరం కట్టినా..అది నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్ట్ కాదు. దీంతో గోదావరి నీటి ని పుష్కలంగా వాడుకునే వీలు న్నా ఏటా వేలాది టిఎంసిలు వృధా గా సముద్రం పాలవుతున్నాయి. వీటిని ఉపయోగించుకునేలా ప్రణాళికలు లేవు. ఉన్నా ప్రాజెక్టులకు డబ్బులు లేవు. డబ్బులన్నీ పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నా యి. గోదావరి నీళ్ల మళ్లింపు కోసం ఇరు రాష్ట్రాలు ఉమ్మడి ప్రణాళి కలు చేయలేకపోతున్నాయి. ఇక ఉన్న కృష్ణా జలాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ..ఏటా పంచాయితీలు తప్పడం లేదు. వేసవి ముంచుకొచ్చి సాగు%-%తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజ లాల వాటాలపై రెండు తెలుగు ప్రభుత్వాలు తన్నులాడుకుం టున్నాయి. పట్టువిడుపుల ఊసే లేకుండా.. చెరోపక్క లాగుతూనే ఉన్నాయి రెండు ప్రభుత్వాలు. రాజకీయాలొద్దంటూనే రాజకీయా లు మాత్రమే చేస్తున్నాయి. పదేళ్లు దాటినా.. ప్రభుత్వాలు మారినా.. అదే లొల్లి.. ప్రతీ వేసవికీ ఈ పంచా యతీ తప్పడం లేదు. 66:34 నిష్పత్తితో 512%-%299 టీఎంసీల చొప్పున కృష్ణా నీళ్లను ఏపీ%-%తెలం గాణలు పంచు కోవాలి. ఇదీ విభజ న తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం. ఇటీ వల నెలరోజుల వ్యవధిలో నాలు గుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కి రాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వ దంతో విరీరూ విరీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చే తులెత్తేసింది కెఆర్ఎంబి. నీటివా టాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజె క్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కృష్ణాబోర్డు కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలుగా మారాయి. పదేళ్ల పాటు కృష్ణా జలాల సమస్యలను పెద్దగా పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ఆనాటి బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు విమర్శలతో ఆనందం చేసుకుంటున్నారు. కృష్ణా నదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయి. అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా ప్రేక్షకపా త్ర వహిస్తోందని చెప్పవచ్చు.



## ప్యాసింజర్ - కండక్టర్ మధ్య చిల్లర గొడవలకు స్వస్తి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. సిటీ ఆర్టీసీ బస్సుల్లో ఆన్లైన్ టికెటింగ్ విధానం మొదలు పెట్టింది. ప్యాసింజర్ %-% కండక్టర్ మధ్య చిల్లర గొడవలకు ఈ విధానంతో స్వస్తి పలకచ్చు. ఇప్పటి నుంచి ప్రతి సిటీ బస్సులో క్యూ ఆర్ కోడ్ స్కానింగ్ ఉంచుతారు. యూపీఐ పెమెంట్స్ ద్వారా టికెట్ తీసుకునే వెసులుబాటు టీజీఎస్ ఆర్టీసీ కల్పించింది. ఆటోమేటిక్ ఫేర్ కలెక్షన్ సిస్టంలో భాగంగా ఆర్టీసీ ఆన్లైన్ టికెటింగ్ తీసుకొచ్చింది. త్వరలోనే మరిన్ని ఆన్లైన్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని ఆర్‌టీసీ ప్రకటించింది. కాగా కాంగ్రెస్ సర్కార్ తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన విషయం తెలిసిందే. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ఒకటి. అయితే, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ 8న ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా ప్రయాణికుల ఛార్జి మొత్తాన్ని ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్ చేసిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి సస్పెన్షన్ ఆర్డర్స్ జారీ చేశారు. అయితే, ఇదే అంశంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నే నిర్ణయం తీసుకుందని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశామని క్లారిటీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యహరించే వారికి ఇది ఒక హెచ్చరిక అంటూ నాయకులు, కార్యకర్తలకు ఆయన వార్నింగ్ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఎవరైనా పార్టీ లైన్ దాటితే కఠిన చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## మహిళా సాధికారత కోసం కొత్త కార్యక్రమాలు

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణపై సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన మహిళాభ్యున్నతి పథకాల అమలు పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల ప్రగతి వివరాలను పరిశీలించారు. మహిళా సాధికారత కోసం కొత్త కార్యక్రమాలు, ఇతర రాష్ట్రాల మహిళా సంక్షేమ విధానాల అధ్యయనం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి సీతక్క తెలిపారు.

## మహిళ సాధికారత దిశగా ప్రభుత్వ పాలన సాగుతోంది

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీల్లో ఉచిత ప్రయాణం కల్పించామని అన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించి ప్రోత్సహించాలనే లక్ష్యంతో త్వరలోనే సీఎం రేవత్ రెడ్డి చేతుల మీదుగా ఉచిత కుట్టు మిషన్ల పంపిణీని ప్రారంభించబోతున్నామని కీలక ప్రకటన చేశారు. సుమారు 40 వేల మందికి వనపర్తిలో త్వరలోనే లబ్ధి పొందనున్నారని అన్నారు. ఉచిత బస్సుతో మహిళలకు కోట్ల ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల కరెంట్ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ఆ నాడు ఇందిరా గాంధీ ఈనాడు సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం తరపున మహిళలకు అండగా ఉన్నదని అన్నారు. పీసీసీ కార్యవర్గంలోనూ మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇస్తున్నామని మరో కీలక ప్రకటన చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో మహిళలకు సరైన ప్రాధాన్యత కల్పించలేదని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ మహిళలు సాధికారత సాధిస్తున్నారని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందితేనే ఆ సమాజం సస్యశ్యామలంగా ఉంటుందని విశ్వసించే కాంగ్రెస్ మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తోందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా 'మహాలక్ష్మి' పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు 'జీరో టికెట్' ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని చెప్పారు. ఉచిత బస్సుతో మహిళలు ఆర్థికంగా బలపడుతున్నారని అన్నారు. ఉచిత బస్సుకు సంబంధించి ప్రభుత్వం రూ.300 కోట్లు భరిస్తోందని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ప్రభుత్వం అందిస్తోంది. జీరో బిల్లుతో సుమారు 50 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రేవంత్, మంత్రుల బృందం మొక్కవోని దీక్షతో కులగణన సర్వే నిర్వహించిందని అన్నారు.

## ఈ నెల 12న ప్రారంభంకానున్న తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి



కలవనుంది. కాగా, తెలంగాణ సర్కార్ శనివారం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు- మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

## బెనిఫిట్ షోలు, ప్రీమియర్, స్పెషల్ షోలపై హైకోర్టు ఆదేశాలు



తెలంగాణ బ్యూరో, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని థియేటర్లలో బెనిఫిట్ షోలు, ప్రీమియర్, స్పెషల్ షోలపై హైకోర్టు మరోసారి కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇకపై థియేటర్లలో స్పెషల్ షోల నిర్వహణకు అనుమతిలేదని స్పష్టం చేసింది. అయితే మల్టీప్లెక్స్‌లకు ఊరట కల్పిస్తూ తాజాగా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 16 సంవత్సరాలలోపు పిల్లలను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. ఈ మేరకు జనవరి 21న జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సవరించింది. దీనిపై తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేసింది.

**ప్రత్యేక షోలపై నిషేధం**

సినిమా థియేటర్లలో షోలు ప్రదర్శించడంలో సినిమాటోగ్రఫీ చట్టాన్ని కచ్చితంగా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం అర్ధరాత్రి 1:30 గంటల నుంచి ఉదయం 8:40 వరకు థియేటర్లలో ఎలాంటి ప్రత్యేక షోలు నిర్వహించరాదని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల పుష్ప 2 సినిమా బెనిఫిట్ షో సమయంలో సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హైకోర్టు ఆదేశాలతో పాటు, ప్రభుత్వం సైతం ప్రత్యేక షోల ప్రదర్శనపై నిషేధాన్ని విధించింది.

గత తీర్పులో సినిమా టికెట్ల ధరల పెంపు, స్పెషల్ షోల నిర్వహణపై దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన జస్టిస్ బి.విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం ఇటీవల కీలక వ్యాఖ్యలు చేసింది. అర్ధరాత్రి షోలకు పిల్లలు అనుమతించడం వల్ల వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 ఏళ్లలోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించవద్దని గతంలో ఆదేశాలు ఇచ్చింది. ఈ విషయంపై అన్ని వర్గాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

**మల్టీప్లెక్స్ యాజమాన్యాల మధ్యంతర పిటిషన్**

అయితే జనవరి 21న ఇచ్చిన తీర్పుపై మల్టీప్లెక్స్ యాజమాన్యాలు మధ్యంతర పిటిషన్ దాఖలు చేశాయి. పిల్లల ప్రవేశంపై ఆంక్షల విధించడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకు హైకోర్టు విధించిన అంక్షలను ఎత్తివేయాలని మధ్యంతర పిటిషన్ లో కోరింది. ఈ వాదానలతో ఏకీభవించిన హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకూ 16ఏళ్ల లోపు పిల్లలను థియేటర్లలోకి అనుమతించవచ్చని తాజాగా ఆదేశాలు ఇచ్చింది.

## విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి అధికారులకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా(ఏటీసీ) అప్ గ్రేడ్ చేసే ప్రక్రియ పురోగతిపై ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఐటీఐలన్నింటినీ ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాల్సిందేనని తెలిపారు. ఐటీఐలు లేనిచోట ఏటీసీలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ కేంద్రాల్లో లేదా పట్టణ ప్రాంతాలకు సమీపంలో ఏటీసీలను ఏర్పాటు చేయాలన్నారు. ఏటీసీలలో అవసరమైన సిబ్బంది ఇతర వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. సిబ్బంది నియామకంపై అధికారులకు సీఎం రేవంత్ పలు సూచనలు చేశారు. ఏటీసీల ఏర్పాటుకు అవసరమైన నిధులు ప్రభుత్వం వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. గిగ్, ప్లాట్ ఫామ్ వర్కర్స్ యాక్ట్ పై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.



## ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరెట్ చేయాలి



తెలంగాణ బ్యూరో, మార్చ్ 01 (తీన్మార్ న్యూస్): ప్రతి దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరెట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్లతో దివ్యదేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యూనిక్ డిసేబిలిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై సమీక్ష నిర్వహించారు. ఆయా జిల్లా కలెక్టర్లు పాల్గొన్న ఈ సమీక్షలో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డిఆర్ డిఓలు యూడిఐడి జనరెట్ చేయాలన్నారు. మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి పలికి వాటి స్థానంలో మీ సేవా కేంద్రాల ద్వారా నూతనంగా యూడిఐడి కార్డుల జారీ చేయాలన్నారు. యూడిఐడి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయని చెప్పారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల డీపీఆర్ లను తయారు చేయాలన్నారు. కాగా దివ్యాంగుల కోసం ఒక జాతీయ డేటాబేస్ ను రూపొందించడం ఈ యూడీఐడీ ప్రాజెక్టు లక్ష్యం. దీని వల్ల దేశంలోని వికలాంగుల పూర్తి వివరాలు కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంటాయి. ఈ స్కీమ్ కింద వైకల్యం ఉన్న వ్యక్తులకు యూనివర్సల్ ఐడీ, వైకల్యం సర్టిఫికేట్ లను అందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.

## కఠినమైన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలం

మొదటి పేజీ తరువాయి



సీఎం రేవంత్ ఆదేశించారు. గనుల శాఖపై శనివారం జరిపిన సమీక్షలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేప్టటే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇక గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలన్నారు.

## డిగ్రీలో సిలబస్ మార్పుకు సిద్ధమైన ఉన్నత విద్యామండలి

మొదటి పేజీ తరువాయి

విద్యా నైపుణ్యాలను నిజ జీవితంలో అనుసరించే పరిస్థితులు ఉండటం లేదు. ఫలితంగా ఉపాధి మార్గాలను అన్వేషించడంలో విఫలమవుతూ చిన్న రీజన్స్‌కు సూసైడ్స్ చేసుకుంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని సిలబస్‌లో మార్పులు చేయాలని నిర్ణయించింది.

**కోర్సులన్నింటిలో మార్పులు**

బీఏ, బీకాం, బీఎస్సీ, బీజెడ్సీ, బీబీఏ, బీఏబీఎడ్, బీఏ బీఎల్‌తో పాటు ఇంజినీరింగ్, డిగ్రీలోనూ సిలబస్ మార్పు చేయనున్నారు. కాలేజీల్లో విద్యనభ్యసించిన తర్వాత పోటీ ప్రపంచంలో వారు ఉపాధి పొందగలిగేలా, స్వయం శక్తిపై జీవించేలా కోర్సులను తీర్చిదిద్దనున్నారు. ప్రస్తుతమున్న సిలబస్‌ను పూర్తిగా మార్చకుండా కేవలం ఉపాధి కల్పించే విధంగా మార్పులు చేయనున్నారు. దీని కోసం ఇప్పటికే విద్యా నిపుణులతో పలు దఫాలుగా చర్చలు జరపడంతో పాటు కమిటీలు సైతం వేశారు. ఆ కమిటీ సూచనలను సైతం పరిగణనలోకి తీసుకొని ఏ గ్రూప్‌లో ఏ కోర్ సబ్జెక్ట్‌లో ఎంత మేర సిలబస్ మార్చాలనే దానిపై డెసిషన్ తీసుకోనున్నారు.

**ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు**

మార్చిన సిలబస్‌ను ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేయనున్నారు. ఈ ఏడాది మార్చిన పాఠ్యాంశాలు సత్ఫలితాలిస్తే ఆ తర్వాత అవసరానికి అనుగుణంగా కోర్ సబ్జెక్టుల్లో పూర్తి స్థాయిలో చేంజెస్ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

**పరిశ్రమలతో ఎంవోయూలు**

విద్యార్థుల్లో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాల పెంపునకు ఇంటర్న్‌షిప్ ఉండేలా ఫార్మా, ఇతర పరిశ్రమలతో ఉన్నత విద్యామండలి ఎంవోయూలు కుదుర్చుకుంటున్నది. అన్ని ప్రైవేట్ కాలేజీలు సైతం ఎంవోయూలు కుదుర్చుకోవాల్సి ఉంటుంది. ఎంఓయూలు కుదుర్చుకున్న పరిశ్రమలు ఆయా అకడమిక్ ఇయర్ చివరిలో జాబ్ మేళాలు నిర్వహించి విద్యార్థుల అర్హత, ఆసక్తికి అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. దీని ద్వారా చదువు పూర్తి కాగానే ఆసక్తి ఉన్న రంగాల్లో స్టూడెంట్స్ ఉపాధి పొందే వీలు ఉంటుందని ఉన్నత విద్యా మండలి భావిస్తున్నది.

## కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. మంచి మైక్ లో చెప్పాలి. చెడు చెవిలో చెప్పాలి అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. మంచి చెప్పడానికి రేవంత్ రెడ్డి చేసిన ఒక్క మంచి పని లేదు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే చెవిలో రక్తాలు కారుతాయి అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినా చెప్పుకోవడానికి ఒక్క మంచి పని కూడా లేదంటే ప్రజలే అర్థం చేసుకోవాలని అన్నారు. అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేధిస్తోందని అన్నారు. మహిళలు, విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు ఇలా చెప్పుకుంటూ పోతే అందరినీ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.




# దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

**పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య**

**మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు**

**సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జనరేట్ చేయాలి**





మహబూబాబాద్ జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,లి
పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చి ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్దారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మధుసూదన రాజు, డి.డబ్ల్యూ.ఓ. ధనమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి అవగాహన కల్పించిన సెర్ప్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడంపై అవగాహన కల్పించాలని సెర్ఫ్ సీఈఓ దివ్య తెలిపారు. శనివారం వీడియో యుడిఐడి, సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు మహిళా సంఘాలు డిపిఆర్ అందచేయు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఆర్డీఓ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, సంక్షేమ శాఖల అధికారులతో సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగ లబ్ధిదారులకి యూనిక్ డిజబులిటి ఐడి (యూడిఐడి ) కార్డు కొరకు యూడిఐడి పోర్టల్ లో ఆన్ లైన్ లో గాని, మీ సేవ ద్వారా కానీ ధరఖాస్తు చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. గతంలో జారీ చేసిన సదరం సర్టిపికేట్లకు యూడిఐడి కార్డులు మంజూరు చేయటం జరిగిందని మార్చి 2025 నుండి సదరం సర్టిపికెట్లు జారీ కొరకు యూడిఐడి పోర్టల్ లో లబ్ధిదారులు దరఖాస్తు చేయుటకు అవగాహన కల్పించాలని సూచించారు. మీ సేవా కేంద్రాల ఆపరేటర్లకి, అధికారులకి శిక్షణ ఇప్పించాలని సూచించారు. దివ్యాన్గులు మార్చి మాసం నుండి యూడిఐడి పోర్టల్ ద్వారా ఖచ్చితమైన చిరునామాతో సదరం సర్టిపికేట్ కొరకు ధరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్ లోకి వెళు తుందని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులు ఇచ్చిన సెల్ ఫోన్ కు మెసేజ్ వస్తుందని తెలిపారు. షెడ్యూల్ ఇచ్చిన ప్రకారం లబ్ధిదారులు మెడికల్ క్యాంప్ కు హాజరైతే వైకల్యం శాతాన్ని ప్రత్యేక వైద్యులు పరిశీలించి వికలాంగ శాతాన్ని నిర్ణయిస్తారని తెలిపారు. తదుపరి సర్టిఫికేట్ మంజూరు చేస్తారని, సర్టిపికెట్స్ ఎలాంటి ట్యాంపరింగ్ జరగకుండా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేసి సంతకం చేసిన ధృవీకరణ ప్రతులను హాస్పిటల్, డిఆర్డీఓ కార్యాలటీలయాల్లో భద్రపరచాలని తెలిపారు. దరఖాస్తులో నింపిన చిరునామాకి యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపటం జరుగుతుందని అన్నారు. సర్టిపికెట్ ను యూడి ఐడి పోర్టల్ నందు డౌన్లోడ్ చేసుకోవచ్చుని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ లో సర్టిపఫికేట్స్ జారీ చేయుటకు అవసరమైన సామాగ్రీ, టెక్నీషియన్స్, వైద్యులు లబ్ధిదారుల పర్సంటేజ్ పరిశీలించుటకు ప్రత్యేక గది, యూడిఐడి సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫిరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారులు యూడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునేందుకు మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, డిఆర్డీఏ, సంక్షేమ శాఖల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ క్యాంప్ లో వికలాంగులకి సర్టిపికెట్ జారీ చేయుటకు కావాల్సిన సామాగ్రీ, టెక్నీషియన్స్, డాక్టర్స్ లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు ఆన్లైన్ లో నమోదు చేసిన అడ్రస్ వివరాలు మెడికల్ క్యాంప్ లో మరోసారి పరిశీలించేలా చూస్తామని తెలిపారు. ఈ విడియో కాన్ఫిరెన్స్ లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి డిఆర్డిఓ నరేష్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెట్ డా నవీన్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర వ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. ఏదేని విద్యుత్తు సమస్య వచ్చినా తక్షణమే స్పందించేందుకు మసీదు పెద్దలకు ఆ ప్రాంతం యొక్క లైన్ మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవ పూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రార్థనా మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఉండాలని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా రంజాన్ పండుగను ప్రజలందరూ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తెలియజేసిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి వంట సామాగ్రి, ఆర్థిక సాయం

**బడే నాగజ్యోతి మాజీ జడ్పీ చైర్మన్, నియోజకవర్గం ఇంచార్జ్**



గోవిందరావుపేట్, మార్చి 01 (తీన్మార్ న్యూస్): గోవిందరావుపేట మండలంలోని చంద్రు తండా గ్రామంలో బానోత్ ఇక్కమ్మ ఇల్లు కాలిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం ఇచ్చి వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. వంట సామగ్రి తో పాటు బియ్యం మరియు దుప్పట్లు పాటు ఆర్థిక సాయం అందించారు. ఇల్లు కాలిపోయిన బానోత్ ఇక్కమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ లక్ష్మీనరసింహ, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు మధుసూదన్ రెడ్డి ఇరుప విజయ, పుర్రి స్వరూప, తాటి శ్రీనివాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు...

## ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాల నివారణ పై సమావేశం

**ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): నేటి డిజిటల్ యుగంలో ఆన్లైన్ లో కేసులను ఎలా ఫైల్ చేయాలి, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాల పట్ల ఎలా జాగ్రత్త వహించాలి అనే అంశాల మీద జిల్లా కోర్టులో శనివారం సమావేశాలు జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ లిటరసీ అనేది చాల ముఖ్యం అన్నారు. కేసుల ఈ ఫైలింగ్ విధానం తెలిసినప్పుడు దేశ వ్యాప్తంగా ఎక్కడైన కేసులను వేసుకునే వీలుంటుందని తెలిపారు. విలువైన సమయం, డబ్బులు పొదుపు అవుతాయని మరియు ప్రయాణ భారం తగ్గుతుందని జడ్జి అన్నారు. ఈ రోజుల్లో ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలు ఎక్కువయ్యాయని వాటి పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, సోషల్ మీడియా, ఏ టి ఎం ల ద్వారా పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని, జాగ్రత్త వహించాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ లు పి. సాయి చరణ్, కే. రాకేష్ మరియు ఐ సి ఐ సి ఐ బ్యాంకు ప్రతినిధులు అనిల్, శ్రీకాంత్ లు పి.పి.టి ప్రెసెంటేషన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, జి. అఖిల, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితావని, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీ మెరుగు రవీందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ అక్షయ, అసిస్టెంట్ చీఫ్ లీగల్ ఎయిడ్ జి. ప్రియాంక, జి.పి. ఇందరపు శివకుమార్, న్యాయవాదులు ఆనంద రావు, రవీందర్, రజినీకాంత్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి విద్యార్థి లక్ష్య సాధనదిశగా కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగామించి సమాజం అభివృద్ధికి తోడ్పాడలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో %ఐతీుఅంటశీతీఏ ంఎష్ట్రశీశీశ్రీం% మరియు %ాబ్ఖుశ్రీషశీఏఏ% విద్యాశాఖ ములుగు సమన్వయంతో జిల్లాలోని 6 మండలాలలోని 20 పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న బాలబాలికలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని బాలబాలికలకు ఉన్నంత చదువు మరియు కెరీర్ యొక్క ప్రాముఖ్యతను వివరి%శీ%చడం జరిగింది. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎదగాలంటే కమిట్మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లెక్సీ బుల్టి ఈ మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగామించి సమాజం అభివృద్ధికి తోడ్పాడలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ఫార్మర్ స్కూల్స్ నేహా రానా, ప్రతినిధులు మరియు టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రామప్ప గుడిని సందర్శించిన కేరళ బృందం




వరంగల్, మార్చి 01 (తీన్మార్ న్యూస్): యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం , భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం నుండి 27 మంది యువతి, యువకులు వరంగల్ కు రావడం జరిగింది. ఇరవై ఏడవ తారీకు నుండి మార్చి మూడో తారీకు వరకు ఐదు రోజులపాటు జరుగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరెండెంట్ బానోతు దేవిలాల్ పర్యవేక్షణలో ఈ రోజు సందర్శించి , కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించిపోయారు. అనంతరం లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇన్చార్జి భాను, ఆర్గనైజర్లు వెల్దండ సురేష్, గాలి బిక్షపతి లు మరియు కేరళ బృందం పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య లక్ష్యం చేరాలి**

**రంజాన్ మాసంకు ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని మండల స్పెషల్ ఆఫీసర్స్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ విస్తరణ అధికారులు, తహసిల్దార్స్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేశామని, జిల్లాలో మొదటి సంవత్సరం 3196, ఒకేషనల్ 1199, మొత్తం 4395, మంది, రెండవ సంవత్సరం 3716, ఒకేషనల్ 1206, మొత్తం 4922, మొత్తం ( 9317) మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, మొత్తం (20 )పరీక్ష కేంద్రాలు, చీప్ సూపర్ డెంట్స్ 05, ఫ్లయింగ్ స్క్వాడ్ 1, ఇన్విజిలేటర్స్ 219, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అమలు చేస్తూ పక్కగా చర్యలు తీసుకున్నామని తెలిపారు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలనీ, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంజూరు అయిన పనుల వివరాలు నమోదు చేయాలని, సూచించారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలో ఉన్న మసీదులలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామపంచాయతీ, పోలీస్, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, లేబర్, అగ్నిమాపక, సివిల్ సప్లై, తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో కలిసి రంజాన్ పండుగ మాసం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీర బ్రహ్మాచారి, సంబంధిత జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21నుండి ఏప్రిల్ 4వరకు ఉదయం 9గంటల 30నిమిషాల నుండి మధ్యాహ్నం 12గంటల 30నిమిషాల వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు 73 చీఫ్ సూపరిడెంట్స్, 5 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 7 రూట్ ఆఫీసర్స్, 73 డిపార్టుమెంటల్ ఆఫీసర్స్,26 సెంటర్ కస్టోడియన్స్, 73 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిల్స్‌ను పోస్టాఫీసులకు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలాని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు మరియు మరుగుదొడ్ల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య పనులను చేపట్టాలని, ఇందుకు మునిసిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేసి, మాల్ ప్రాక్టీసులను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తగిన మందులతో ఆశాలను, ఎ ఎన్ లను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, పోలీస్ శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, మార్చి 01 (తీన్మార్ న్యూస్): వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సందర్భంగా సీఎంకి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని,జిల్లా నేతలు. వరంగల్ ప్రజల కోరిక మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. హైదరాబాద్ లో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి జిల్లా ప్రజల పక్షాన,ప్రజా ప్రతినిధుల పక్షాన ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు శ్రీమతి కడియం కావ్యా, పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు, మురళి నాయక్ మరియు దొమ్మటి సాంబయ్య ఉన్నారు.

# పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలు అయినా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పంచాయతీ, నీటిపారుదల మరియు రెవెన్యూ శాఖ ల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కొరకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహించాలని, నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు ఆయా శాఖల సిబ్బంది కి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్ నీకోసం ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ ల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి వనరులు బఫర్ జోన్ , ఎఫ్ టి ఏ లలో ఉండవద్దన్నారు. లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరి పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలన చేయాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్ ను గుర్తించాలన్నారు. అధికారులు అందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు వారాల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేసేలా పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ను ఆదేశించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో తక్కువ సంఖ్యలో ఉన్న దరఖాస్తులను రెండు రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆర్డీవోలు మధు, దామోదర్ రావు ను ఆదేశించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

## ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలి


## ఈ నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ

## 17 పరీక్షా కేంద్రాల ఏర్పాటు



జనగామ జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం, జిల్లాలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇంటర్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం (17) పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో (4251) మంది, రెండో సంవత్సరంలో (4694) మందితో మొత్తం (8945) మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్ష కేంద్రాలకు సమీపంలో గల జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. మాల్ ప్రాక్టీస్ కు ఎక్కడా కూడా అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, మూత్రశాలలు, ఫర్నిచర్, బెంచీలు, ఫ్యాన్ లు, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలను ఎంతో జాగ్రత్తగా భద్రపరుచుకొని తరలించాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎవరికీ కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్ ల అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణను సరైన విధంగా నిర్వహించాలని, ఫాగింగ్ చేయించాలన్నారు. తహసీల్దార్లు పరీక్ష కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని సూచించారు. ఈ గూగుల్ మీట్ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ



సూర్యాపేట, మార్చి 01 (తీన్మార్ న్యూస్): లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ దిర్శించర్ల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన పదవ తరగతి విద్యార్థులకు పిడి రామానుజాచార్యులు సతీమణి మంగతాయారు సహకారంతో పాఠశాలలో చదువుతున్న 16 మంది విద్యార్థులకు సుమారు మూడువేల రూపాయలతో పరీక్ష లకు సంబంధించిన సామాగ్రిని క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి నేరేడుచర్ల జిహెచ్ఎం బట్టు మధు క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, మధు జిలకర రామస్వామి మాట్లాడుతూ ముదుంబై రామానుజాచార్యులు ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయం చేసి పేద పిల్లల ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించిన మంచి హృదయం గల అధ్యాపకుడు అని ఆయన స్మారకర్థం సతీమణి మంగతాయారు మిర్యాలగూడ డివిజన్ స్థాయిలో మరియు మండలానికి సంబంధించి దిర్శించర్ల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించినందుకు వారికి క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు మరియు ప్రాథమిక పాఠశాలఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ రెడ్డి,క్లబ్ సభ్యులు రిటైర్డ్ జిహెచ్ఎం చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిత్రం విశ్వనాథ్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కర్రీ సూర్యనారాయణ రెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు,వి శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం జే శ్రీనివాస్ ఏ అశోక్, విజయకుమార్, సైదా బి నూర్జహాన్,రాములు నెల్సన్, ఇందిరా, సబియ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు 'స్ఫూర్తి" కార్యక్రమం

## 106 ప్రభుత్వ పాఠశాలల్లో నేడు స్ఫూర్తి కార్యక్రమం నిర్వహణ





వరంగల్ జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచన మేరకు విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు వినూత్నంగా 'స్ఫూర్తి" కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచనల మేరకు

4వ విడత స్ఫూర్తి కార్యక్రమాలను శనివారం సాయంత్రం జిల్లాలోని 9 మండలాలైన చెన్నరావుపేట, దుగ్గొండి, గీసుకొండ, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, సంగె%శీ%, వర్ధన్నపేట మండలాలలోని 106 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 6 నుండి 12 తరగతుల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో జిల్లా స్థాయి అధికారి పర్యవేక్షణలో, అపార అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి నిర్వహించడం జరిగింది. జిల్లాలోని ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి స్ఫూర్తి కార్యక్రమాలు నిర్వహించారు. దీనితో 4 విడతల్లో జిల్లాలో గల మొత్తం (180) ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం జరిగింది. యూనిసెఫ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ విద్యార్థుల అభివృద్ధికి జారీచేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సత్య శారద ప్రత్యేక శ్రద్ధ వహించి రూపొందించిన స్ఫూర్తి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో స్వీయ అవగాహన సానుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూనికేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తిడిని జయించే నైపుణ్యం విద్యార్థులలో కల్పిస్తూ జీవన నైపుణ్యాలపై. 106 పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక శ్రద్ధ చొరవ వహించి స్ఫూర్తి కార్యక్రమాన్ని వరంగల్ జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీన జిల్లాలో శ్రీకారం చుట్టి, మొదటి విడతలో వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలకు, రెండవ విడతలో ఫిబ్రవరి 15వ తేదీన రాయపర్తి మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలకు, మూడవ విడతలో ఫిబ్రవరి 23వ తేదీన వరంగల్, ఖిలా వరంగల్ మండలాల్లోని 45 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలకు స్ఫూర్తి కార్యక్రమం ద్వారా జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా, మండల స్థాయి అధికారులు మండల ప్రత్యేక అధికారులు, 106 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక యంత్రాలపై సిబ్బంది అవగాహన పొందాలి

## సిబ్బందిని ఆదేశించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అగ్నిమాపక( ఫైర్ ) యంత్రాల వినియోగంపై కలెక్టర్ కార్యాలయం సిబ్బందికి శిక్షకులతో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన పొందాలని, వాటి పనితీరును తెలుసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఏ.కె.మన్సూరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలి


## పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య




హనుమకొండ జిల్లా, మార్చి 01 (తీన్మార్ న్యూస్): ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసుం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మేన శ్రీను, డి.డబ్ల్యూ.ఓ. జయంతి, మెడికల్ సూపర్డెంట్ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి భగవాన్ రెడ్డి

## మృతురాలి చిత్రపటానికి పూలమాలతో నివాళ్లు



వెంకటాపూర్, మార్చి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ సూచనల మేరకు ఈరోజు వెంకటాపూర్ మండలం ఆనందాపూర్ గ్రామంలో ఇటీవలకాలంలో పుట్ట సరోజన మరణించగా ఈరోజు దశదినకర్మకు హాజరై,చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి.భగవాన్ రెడ్డి వారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నిరెడ్డి.రాజిరెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షులు పొలసాని భీంరావ్, మాజీ సర్పంచ్ మేకల రాజమొగిలి, సామల జయపాల్ రెడ్డి, తోకల అశోక్, ఎరుకొండ రాజు, కవిరాజు, ఓంకార్ మరియు తదితర నాయకులు హాజరయ్యారు.

# అధికంగా బీసీలు ఉన్నందుకా..? గింత సాగునీటి కష్టాలు

**సాగునీరందక అన్నదాత కన్నీటి సేద్యం.**

**చాలినంత సాగునీరున్నా.. తప్పని నీటి కష్టాలు.**

**ఇదేం కర్మ గింత ఘోరం చూడలే రైతన్న ఆవేదన.**

**సాగునీరందక అన్నదాత కన్నీటి సేద్యం.**

**కాలువలు పూడుకుపోవడంతో పిచ్చిమొక్కలు ముండ్లపొదలు జమ్మూ సిల్టు పొలాలకు అందని నీరు.**

**ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని రైతుల ఆవేదన.**

**ప్రజా ప్రతినిధులు అధికారులు పర్యవేక్షించి కాలువల ద్వారా సరిపడా సాగునీళ్లు ఇవ్వాలి.**







దేవరకద్ర ప్రతినిధి,మార్చి01(తీన్మార్ న్యూస్) : ఆమడ దూరం నుంచి టీఎంసీల నీళ్లను తరలి వెళ్తున్నా తమ పంటలకు మాత్రం నీళ్లు అందడం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన.వేసవికి ముందే పంటలకు నీటి కష్టాలు తప్పడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం,కొత్తకోట మండలం పరిధిలో భారీ నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకం లిఫ్ట్ -2 ఆమడబాకుల ఏనుకుంట రిజర్వాయర్ పరిధిలోని ఆయకట్టు గ్రామాలు వడ్డెవాట తాండ,తీర్మాలయాపల్లి,ఆజ్జకొల్లు ఆయకట్టు పరిధిలోని గ్రామాల ప్రజలు అధికంగా బీసీలు ఉండడంతో తమకు సాగునీటి తిప్పలు కష్టాలు తప్పడం లేదని నీటి కటకటాలు చూపిస్తున్నారని ఇంకెన్నాళ్లు ఈ రాచరికమని ఆవేదన చెందుతున్నారు.కాలువల ద్వారా నీళ్లు ముందుకు వెళ్లలేక పిచ్చిమొక్కలు,ముండ్లపొదలు,జమ్మూ,సిల్టు మరియు చెత్త చెదారం కాలువల విపరీతంగా పెరుకపోవడంతో చివరిదాకా నీళ్ళు పారక రైతులు అవస్థలు పడుతున్నారు.కాలువల ద్వారా నీళ్లు రాలేక,బావులు,బోర్లలో నీళ్లు తగ్గుముఖం పట్టడం మరియు ఉప్పునీరుగా మారిపోవడం,అధిక చీడపీడలు పెరగడం,సాగునీటి కోసం రైతుల ఇబ్బందులు మొదలయ్యాయి. పక్కనే చాలినంత సాగునీరు ఉన్నప్పటికీ రైతులకు సాగు నీటి కష్టాలు వచ్చాయి.శిథిలావస్థలో కాలువ,సమృద్ధిగా నీరున్నా ఆయకట్టుకు అందని దుస్థితి మరమ్మతుల కోసం రైతులు ఎదురుచూపులు చూస్తున్నారు.మరమ్మతులకు నోచుకోకపోవడంతో కాలువలో గడ్డి,పిచ్చిమొక్కలు,మట్టి నిండిపోయి నీరు ముందుకు వెళ్లలేని విధంగా తయారైంది.13 ఏండ్లుగా నీటి పారుదల శాఖ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడంతో కాలువ ఆనవాళ్లు కనిపించని స్థితిలో గడ్డితో నిండిపోయిందని రైతులు అంటున్నారు.

## కష్టాన్నే నమ్ముకున్న అన్నదాతను కాటేసింది

అదృష్టాన్ని కాకుండా కష్టాన్నే నమ్ముకున్న అన్నదాతను ప్రస్తుత సీజన్ కాటేసింది.13 సంవత్సరాల నుంచి అప్పటినుంచి నేటి వరకు కాలువలో చుక్క నీరు పారగా రైతులకు చుక్కలు చూపిస్తున్న ఏనుకుంట ఆయకట్టు రిజర్వాయర్ కాలువలను పాలకులు అధికారులు పట్టించుకోకపోవడంతో వడ్డెవాట తాండ,తీర్మాలయాపల్లి,ఆజ్జకొల్లు గ్రామాలకు ఆయకట్టు దాదాపుగా 3 వేల ఎకరాల వరకు సిస్తూ సాగు అవుతుంది.సాగునీళ్లు లేక కొందరు రైతు పొలాలు బీడు భూములుగా మారాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ఆయకట్టు సాగునీటి సమస్యలను పరిష్కరించి,రైతులకు సాగునీటి కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.ఎండాకాలం ప్రస్తుతం ఈ సీజన్‌లో నీటి ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం సమస్య పరిష్కరించి ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు పర్యవేక్షించి కాలువల ద్వారా సరిపడా నీళ్లు ఇవ్వాలని,చివరి ఆయకట్టుకు నీరందేలా చర్యలు తీసుకోవాలని గ్రామాల రైతులు కోరుతున్నారు.లేకపోతే ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.ఇప్పటికైనా స్పందించి కాలువల్లో పూడికలు తీయించి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పోలీస్ స్టేషన్ కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

సూర్యాపేట, మార్చి 01 (తీన్మార్ న్యూస్): ఈనెల ఐదు నుండి జరుగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు శనివారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ కు చేరాయి. కట్టుదిట్టమైన భద్రతతో ప్రశ్న పత్రాలు చేరాయని,వాటిని స్వాధీనం చేసుకొని స్ట్రాంగ్ రూములలో భద్రపరుస్తామని సిఎస్ వెంకటరమణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ డాక్టర్ ఒగ్గు సతీష్,డి వో శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, కానిస్టేబుల్ గుంజ వెంటేశ్వర్లు పాల్గొన్నారు.



## పోక్సో కేసుపై కలెక్టర్ వివాదాస్పద వ్యాఖ్యలు.. బదిలీ వేటు




**తిరుచ్చి :** తమిళనాడులోని మైలాడుదురై జిల్లా సీర్గాళిలో గతనెల 24న అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లిన మూడున్నరేళ్ల చిన్నారిపై 16 ఏళ్ల బాలుడు లైంగిక వేధింపులకు పాల్పడి, తీవ్రంగా గాయపరిచాడు. ఈ కేసుపై జిల్లా కలెక్టరు మహాభారతి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ప్రభుత్వం ఆయనపై బదిలీ వేటు వేసింది. ఆయన స్థానంలో ఈరోడ్ కార్పొరేషన్ కమిషనర్ హెచ్ఎస్ శ్రీకాంత్‌ను నూతన కలెక్టర్‌గా నియమిస్తూ ప్రకటన విడుదల చేసింది.

### మంచు చరియల కింద 22 మంది..

బాలల భద్రతపై నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు మహాభారతి మూడేళ్ల బాలికపై అత్యాచారం కేసును ఉద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటువంటి కేసుల్లో అధికారులు రెండువైపులా ఆలోచించాలని అన్నారు. బాలిక అతడిపై ఉమ్మేయడంతోనే ఆగ్రహానికి గురై లైంగిక వేధింపులకు గురిచేసి తీవ్రంగా గాయపరిచాడని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో దుమారం రేగింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై కలెక్టర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదర్శవంతమైన స్థానంలో ఉన్నవారు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. డీఎంకే ఎంపీ కనిమొళి కలెక్టర్‌పై విమర్శలు గుప్పించారు. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. మైలాడుదురై జిల్లా సీర్గాళిలో అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లిన మూడున్నరేళ్ల బాలికపై 16 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి పాల్పడంతోపాటు హత్యాయత్నం చేశాడు. బాలిక పరిస్థితి విషమంగా ఉంది. ఈ దారుణానికి పాల్పడిన బాలుడిని పోలీసులు మంగళ వారం అదుపులోకి తీసుకున్నారు. బాలుడు దురుద్ధేశంతో బాలిక వద్దకు వచ్చినప్పు డు ఆ చిన్నారి తప్పించుకునే ప్రయత్నం చేసిందని దీంతో అతడు పక్కనే ఉన్న ఇటుకతో ఆమె తల, ముఖంపై కొట్టి తీవ్రంగా గాయపరిచినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## టీవీ ఇంటర్వ్యూలో ఐఐటీ బాబాపై దాడి



**నోయిడా :** ఇటీవల ప్రయాగ్‌రాజ్ వేదికగా జరిగిన అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక కుంభమేళా లో ఐఐటీ బాబాగా అభయ్ సింగ్ పాపులర్ అయిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఆయన ఒక టీవీ ఛానల్‌లో ఇంటర్వ్యూ ఇస్తుండగా.. తనపై పలువురు దాడి చేశారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం నోయిడాలోని ఓ ప్రైవేటు టీవీ ఛానెల్‌కు అభయ్ సింగ్ ఇంటర్వ్యూ ఇచ్చారు. అదే సమయంలో కొందరు కాషాయ దుస్తులు ధరించి న్యూస్‌రూమ్‌లోకి ప్రవేశించారు. వారు తనతో అసభ్యంగా ప్రవర్తించారని, తనపై దాడికి పాల్పడ్డారని ఐఐటీ బాబా ఆరోపించారు. ఈ ఘటనపై ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం తనకు న్యాయం చేయాలంటూ పోలీస్ అవుట్ పోస్టు ముందు బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో అధికారులు జోక్యం చేసుకొని ఆయనకు నచ్చజెప్పి అక్కడినుంచి పంపించారు. ఇదిలాఉండగా.. ఈ ఘటనకు ముందు ఐఐటీ బాబానే ఛానల్ యాంకర్‌పై దాడి చేసినట్లు తెలుస్తోంది.హరియాణాకు చెందిన అభయ్ సింగ్.. ఐఐటీ బాంబేలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ పూర్తిచేసినట్లు ఆయన చెబుతున్నారు. కొంతకాలం కార్పొరేట్ సంస్థలో పనిచేసిన ఆయన.. దాన్ని వదులుకొన్నారు. ఫొటోగ్రఫీపై మక్కువతో అటువైపు దృష్టిసారించారు. ఈక్రమంలో ఆధ్యాత్మికం వైపు అడుగులు వేశారు. కుంభమేళాకు వచ్చి ఓ వార్తా ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇవ్వడంతో ఆయన పేరు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది.

## మణిపూర్ పరిస్థితులపై సమీక్ష

### అమిత్ షా కీలక ఆదేశాలు



**ఢిల్లీ:** గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపూర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

## 15 ఏళ్లు దాటిన వాహనాలకు బంకుల్లో ఇంధనం బంద్..!




**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. “పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదు” అని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యాసంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్‌నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.

## ఎన్నికల రేసులో కొనసాగుతా..

### కెనడా మంత్రి అనితా ఆనంద్



**కెనడా :** కెనడాలో ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేస్తానని గత నెలలో ప్రకటించారు. ఈ క్రమంలో తదుపరి ప్రధాని ఎన్నిక ఆసక్తిగా మారింది. అయితే, కొన్ని రోజుల ముందు పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించిన రవాణా మంత్రి, భారత సంతతికి చెందిన అనితా ఆనంద్ తాజాగా మరో ప్రకటన చేశారు. తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ‘అమెరికా చట్టవిరుద్ధమైన సుంకాల బెదిరింపుల నేపథ్యంలో కెనడా అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మన దేశ భవిష్యత్తుకు సంబంధించి ఇది చాలా క్లిష్టమైన సమయం. ఇలాంటి సమయంలో నేను దూరంగా ఉండలేను. ప్రజలకు నా సేవలు అందించడానికి, తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా’ అని ఆమె రాసుకొచ్చారు. ట్రూడో రాజీనామా ప్రకటన అనంతరం ప్రధాని రేసులో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అందులో అనితా ఆనంద్ పేరు కూడా ఉంది. అయితే, కొన్నాళ్లక్రితం ప్రధాని రేసు నుంచి తాను తప్పుకొంటున్నట్లు ఆమె ప్రకటించారు. ఓక్విల్లే పార్లమెంట్ ఎంపీగా మరలా ఎన్నికవ్వాలని కోరుకోవట్లేదన్నారు. ఈ క్రమంలోనే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తాజాగా వెల్లడించారు. తమిళ్, పంజాబీ మూలాలున్న అనితా 2019లో ఓక్‌విల్లే నుంచి ఎంపీగా ఎన్నికైన వెంటనే ట్రూడో క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. 2019 నుంచి 2021 వరకు ప్రజాసేవల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రెండేళ్ల పాటు రక్షణమంత్రిగానూ వ్యవహరించారు. ఇటీవల మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత రవాణా, అంతర్గత వాణిజ్య వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబ్‌కు చెందినవారు. ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. దీంతో ఆయన స్థానంలో తదుపరి నాయకుడిని ఎన్నుకునే పనిలో పార్టీ నిమగ్నమైంది. ఈక్రమంలో తదుపరి ప్రధాని రేసులో లిబరల్ పార్టీ నేతలు క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీ బ్లాంక్, మెలనీ జోలీ, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీ క్లార్క్‌తో పాటు భారత సంతతి ఎంపీలు అనిత ఆనంద్, జార్జ్ చాహల్ పేర్లు వినిపిస్తున్నాయి.



## ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టుల మృతి

### మృతుల్లో మహిళా నక్సలైట్!

**కొత్తగూడెం :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు సమాచారం అందడంతో కోబ్రా, డీఅర్జీ, జిల్లా బలగాల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో తారసపడ్డ మావోయిస్టులు భద్రతాబలగాలపై కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన సుమారు 500 మందితో కూడిన భద్రతా దళాలు నలుదిక్కుల నుంచి మావోయిస్టులను చుట్టుముట్టాయి. మావోయిస్టుల కాల్పులతో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఇరు వర్గాల మధ్య నాలుగు విడతలుగా కాల్పులు జరిగాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గంలో పారిపోయారు. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురు కాల్పుల్లో మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులతో పాటు వారికి సంబంధించిన మారణాయుధాలు, ఇతర వస్తు, సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనపరుచుకున్నాయి. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు ఉన్నట్లు సమాచారం. భద్రత దళాలు ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపులు చేపడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.



## ట్రంప్‌తో వివాదం.. స్వదేశంలో జెలెన్ స్కీకి జన నీరాజనం!

**ఉక్రెయిన్ :** రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి కోసం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో వైట్ హౌస్ వేదికగా సాగిన చర్చల సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సాగించిన వాగ్యుద్ధం ఆయనను సొంత దేశం ప్రజల్లో హీరోను చేసింది. ట్రంప్ తో వివాద ఘటన పరిణామాలు ఎలా ఉంటాయోగాని జెలెన్ స్కీ వ్యవహరించిన తీరును ఉక్రెయిన్ ప్రజలు ప్రశంసిస్తున్నారు.వైట్ హౌస్ తో యుద్ధం చేశారంటూ జెలెన్ స్కీని సోషల్ మీడియా వేదికగా పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్ సహా పలు యూరోపియన్ దేశాలు కూడా జెలెన్ స్కీకే తమ మద్ధతు తెలిపాయి. వైట్ హౌస్ లో చర్చల సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో రాజీ పడాలని..తాను శాంతిదూతగా ఉంటానని..లేదంటే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందంటూ ట్రంప్ ఎంత బెదిరించే ధోరణిలో మాట్లాడినా..ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా మధ్యలో మరింత హెచ్చరిక వ్యాఖ్యలు చేసిన ఏ మాత్రం తగ్గకుండా జెలెన్ స్కీ వారికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.పుతిన్ హంతకుడని..ఘాటుగా రిప్లై ఇచ్చారు. శాంతిచర్చల చొరవకు ప్రతిఫలంగా అమెరికాకు ఉక్రెయిన్ లో ఖనిజాల తవ్వకం ఒప్పందంపై సంతకం చేయాల్సి ఉన్నా మధ్యలోనే జెలెన్ స్కీని బయటకు వచ్చారు. ఇప్పటికే అగ్ర రాజ్యం రష్యాతో యుద్ధం చేస్తున్నప్పటికి మిత్రదేశం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి తలొగ్గని జెలెన్ స్కీ పై సొంత దేశ ప్రజలు హీరోగా చూస్తున్నారు. వైట్ హౌజ్ చర్చల వీడియోలు చూసిన వారు జెలెన్ స్కీకి తమ మద్ధతు తెలుపుతున్నారు.మరోవైపు వైట్ హౌస్ శాంతిచర్చలు విఫలమైన నేపథ్యంలో జెలెన్ స్కీ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. ఉక్రెయిన్ గళాన్ని వినడం..దాన్ని మర్చిపోకపోవడం చాల ముఖ్యమంటూ జెలెన్ స్కీ చేసిన ట్వీట్ చర్చనీయాంశమైంది.

## ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై దాడి చేయడమా?

### బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడుల చేయడం హేయం : కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ప్రజాపాలన అంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై గొంతెత్తి చెప్తే దాడులు చేయడమా అని..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. నిన్న సాతాపూర్‌లో జరిగిన దాడి మరవముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన ఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు అని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా..? ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయని కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం.. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

## రిజర్వేషన్ ఎక్కువగా మాలలే అనుభవించారు : మందకృష్ణమాదిగ



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఇప్పటి వరకు జనాభా ప్రతిపాదన కాకుండా ఎస్సీలో మాలలే ఎక్కువ రిజర్వేషన్ ఫలాలు అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులా లను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెరిగిన నేరాలు, హింసలు

### శాంతియుత తెలంగాణలో ఒక్కసారిగా దాడులు : హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి 1 :** ఏడాది కిందటి వరకు శాంతియుతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో తాజాగా బీఆర్ఎస్ కేడర్‌పై జరిగిన దాడే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేయిస్తోంది. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడి జరిగి ఒక రోజు గడవక ముందే నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు గర్హనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతిపార్టీకి ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. బీఆర్ఎస్ ఈ పనులు చేస్తుంటే కాంగ్రెస్‌కు జీర్ణం కావడం లేదు. తమ వైఫల్యాలు ప్రజలకు తెలిస్తాయని భయపడుతూ దాడులుకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. ఇలాంటి ఎన్నో అణచివేతలను ఎదుర్కొని నిలిచింది. దాడులకు, కేసులకు మా కార్యకర్తలు భయపడరు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తమ కర్తవ్యం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను అని హరీశ్‌రావు తెలిపారు.

## ఈ ఎండాకాలంలో మండుటెండలు తప్పవు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి




**హైదరాబాద్, మార్చి 1:** ఈ ఎండాకాలం మండుటెండలు తప్పవని, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత సాధారణం కంటే అధికంగా ఉ ంటుందని.. వడగాలులు కూడా తీవ్రంగా ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఏప్రిల్, మే నెల వచ్చేసరికి 44 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 1901 నుంచి 2025 వరకు సరాసరి సగటు తీసుకుంటే ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ప్రధానంగా దక్షిణ, మధ్య తెలంగాణతో పాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వెల్లడించింది. దక్షిణ, ఉత్తర తెలంగాణలో రాత్రి పూట ఉష్ణోగ్రతలు సైతం సాధారణం కంటే రెండు డిగ్రీలు పెరిగే సూచనలున్నాయని తెలిపింది. 125 సంవత్సరాల సరాసరి సగటు తీసుకుంటే గాలిలో తేమ చాలా తగ్గిందని పేర్కొంది.

## మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

- 8 నుంచి రవాణాకు అనుమతులు
- ఉన్నతస్థాయిలో సమీక్షించిన హోంమంత్రి అమిత్ షా





**న్యూఢిల్లీ, మార్చి 1:** గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి.. కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉ న్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉ త్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

## ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు

### 15 ఏళ్లు పైబడ్డ వాహనాలకు నో పెట్రోల్



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశ రాజధాని దిల్లీ లో కాలుష్య నివారణకు చ ర్యలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా కొత్తగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. 'పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉ పసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్‌నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.

## నెలరోజులపాటు డెమో రైళ్లు రద్దు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** కాచిగూడ-నిజామాబాద్ మధ్య నడిచే (77601/77602)డెమూ రైళ్లను శనివారం నుంచి మార్చి నెలాఖరు దాకా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. కాచిగూడ-నిజామాబాద్ సెక్షన్‌లో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగానే ఈ రైళ్లను రద్దు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. లింగంపల్లి-విజయవాడ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (ఎంప్లాయీస్ ట్రైన్)కు అదనంగా మరొక ఏసీ చైర్‌కార్‌ను జత చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. శ నివారం విజయవాడ నుంచి లింగంపల్లి వచ్చే (12795) ఎక్స్‌ప్రెసలో, ఆదివారం లింగంపల్లి నుంచి విజయవాడ వెళ్లే (12796) ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులకు అదనపు ఏసీ చైర్‌కార్ 15రోజుల పాటు అందుబాటులో ఉంటుందని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.

## పంజాగుట్ట హోటల్‌లో అగ్నిప్రమాదం

### తక్షణ చర్యలతో తప్పిన ముప్పు

**హైదరాబాద్, మార్చి 1:** పంజాగుట్టలోని షాన్‌బాగ్ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. షాన్‌బాగ్ హోటల్‌లోని ఐదో అంతస్తులో మంటలు ఎగసి పడ్డాయి. కిచెన్‌లోని తందూరి రోటీ బట్టీలోని చిమ్మిలో ఆయిల్ పేరుకు పోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపు చేసారు. మరోవైపు.. ఈ ప్రమాదంపై అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలార్పారు. ఈ అగ్ని ప్రమాదంపై పంజాగుట్ట సీఐ శోభన్ కుమార్ మాట్లాడుతూ.. పంజాగుట్టలోని షాన్ బాగ్ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పారు. వంటగదికి అనుసంధానమైన చిమ్నా నుంచి స్వల్పంగా మంటలు చెలరేగాయని.. అప్రమత్తమై ఎమ్జ్గ÷న్సీ సిలిండర్‌తో సిబ్బంది మంటలు ఆర్పేశారని తెలిపారు. అనంతరం.. ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించామని.. తందూరి రోటీ- చిమ్నాలో నూనె చుక్కలు పేరుకుపోవడంతో స్వల్పంగా మంటలు చెలరేగాయని సీఐ చెప్పారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శోభన్ కుమార్ తెలిపారు.



## 7నుంచి శ్రీవారి తెప్పోత్సవాలు

**తిరుమల, మార్చి 1 :** తిరుమలలో 7 నుంచి 13వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరగనున్నాయి. ప్రతిరోజు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఈ ఉ త్సవాలను నిర్వహిస్తారు. తొలిరోజు సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి పుష్కరిణిలో తెప్పపై మూడుచుట్లు విహరిస్తారు. చివరి మూడు రోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి మూడవరోజు మూడు, నాలుగో రోజు ఐదు, చివరిరోజు ఏడు చుట్లు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. లాగే శ్రీలక్ష్మి జయంతి, తుంబురతీర్థ ముక్కోటి, అన్నమాచార్య వర్ధంతి కార్యక్రమాలనూ టీటీడీ నిర్వహించనుంది.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

### 11వ తేదీన ముగియనున్న ఉత్సవాలు

**యాదగిరిగుట్ట, మార్చి 1 :** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో శనివారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలిపూజల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ప్రధాన అర్చకులు నల్లన్తీఘల్ లక్ష్మీ నరసింహ చార్యులు, కాండూరి వెనకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 11 వరకు జరుగనున్నాయి. 1 నుంచి 3 వర కు సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు 'నృసింహ వైభవం' ఆధ్యాత్మిక ప్రవచనం, 9వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7న స్వామివారి ఎదుర్కోలు, 8న తిరుకల్యాణం, 11న అష్టోత్తర శతఘటా భిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హెూ మం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.





## ఏం చేయాలో రోహిత్‌కు తెలుసు

### భారత అసిస్టెంట్ కోచ్ ర్యాట్ టెన్‌దస్కతే

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ చివరి లీగ్ మ్యాచ్‌ను ఆదివారం ఆడనుంది. దుబాయ్ వేదికగా న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఇప్పటికే సెమీస్‌కు చేరిన భారత్.. ఈ మ్యాచ్‌లో గెలిస్తే అగ్రస్థానం దక్కించుకోనుంది. అయితే, టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మకు గాయమైందనే వార్తలు వచ్చాయి. కానీ, అతడు మాత్రం నెట్స్‌లో సాధన చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో హిట్‌మ్యాన్ గాయంపై భారత జట్టు అసిస్టెంట్ కోచ్ ర్యాట్ టెన్‌దస్కతే స్పందించాడు. "రోహిత్ ఫిట్‌నెస్ చాలా బాగుంది. అతడు బ్యాటింగ్ కూడా ప్రాక్టీస్ చేశాడు. ఫీల్డింగ్‌నూ సాధన చేశాడు. అవును అతడికి గాయం కావడం వాస్తవమే. కానీ, అది కొత్తది కాదు పాతదే. అతడికి దానినుంచి ఎలా బయటపడాలో తెలుసు. ఇప్పుడు ఫిట్‌నెస్ పరంగా అత్యుత్తమంగా ఉన్నాడు. ఇక తుది జట్టులో కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌ల్లో ఎవరిని ఉంచాలనేది చాలా కఠినమైన నిర్ణయం. కేఎల్ (%ఖూ ఝష్ట్రబశ్రీ%) బాగా ఆడుతున్నాడు. గతంలో అతడికి ఎక్కువగా అవకాశాలు రాలేదు. ఆరు లేదా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఎక్కువ బంతులు ఆడే అవకాశం ఉండదు. కానీ, కేఎల్ మాత్రం వచ్చిన ఛాన్స్‌ను అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. జట్టులో ఇద్దరు నాణ్యమైన వికెట్ కీపర్లు ఉండటం మంచిదే. ఎప్పుడు అవసరం వచ్చినా సత్తా చాటేందుకు రిషభ్ సిద్ధంగా ఉంటాడు" అని ర్యాన్ వెల్లడించాడు.

## భారత్‌కు న్యూజిలాండ్ స్టార్ మద్దతు




భారత్‌తో ఆదివారం న్యూజిలాండ్ తలపడనుంది. దుబాయ్‌లోనే టీమ్‌ఇండియా అన్ని మ్యాచులు ఆడటంపై పలువురు మాజీలతోపాటు దక్షిణాఫ్రికా ఆటగాడు వాన్‌డర్ అసంతృప్తి వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. అయితే, దక్షిణాఫ్రికా కోచ్ రాబ్ వాల్టర్ మాత్రం విభిన్నంగా స్పందించిన సంగతి తెలిసిందే. తాజాగా న్యూజిలాండ్ ఆటగాడు మైకెల్ బ్రేస్‌వెల్ కూడా టీమ్‌ఇండియాకు మద్దతుగా మాట్లాడాడు. "అసలు దీనిమీద ఎందుకు చర్చ జరుగుతుందో తెలియడం లేదు. ఇది ముందే నిర్ణయం తీసుకోవడం జరిగింది. వ్యక్తిగతంగా నేను కొత్త మైదానంలో ఆడేందుకు ఆసక్తి చూపిస్తా. అక్కడి పరిస్థితులను అలవాటు చేసుకొనేందుకు ప్రయత్నిస్తా. దుబాయ్‌లో పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. ఎంత త్వరగా ఆ పిచ్‌ను అర్థం చేసుకుంటే అంత మంచిది. మేం పాకిస్థాన్‌లోనూ ఆడాం. అక్కడి మ్యాచ్‌లనూ ఆస్వాదించా" అని బ్రేస్‌వెల్ వ్యాఖ్యానించాడు.

## కివీస్‌తో పోరు.. ఆ ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకొనేనా?



ఛాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం భారత్ – న్యూజిలాండ్ మధ్య చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ ట్రోఫీని టీమ్‌ఇండియా కైవసం చేసుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటికే సెమీస్ చేరిన భారత్.. గ్రూప్ స్టేజ్‌లో అగ్రస్థానం సాధించాలంటే కివీస్‌ను ఓడించాలి. అంతేకాకుండా పాతికేళ్ల నాటి ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇప్పుడిదొక చక్కటి అవకాశం. గతంలో ఇరు దేశాల మధ్య పోరులో ఎవరు పైచేయి సాధించారంటే? ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్, భారత్ జట్లు సుమారు 25 ఏళ్ల తర్వాత ఒక దాంతో మరోటి పోటీ పడనున్నాయి. చివరిగా ఈ రెండు జట్లు కెన్యా వేదికగా జరిగిన 2000 ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్‌లో పోటీ పడ్డాయి. అప్పుడు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. తర్వాత ఛేదన ప్రారంభించిన న్యూజిలాండ్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే 49.4 ఓవర్లలో 265 పరుగులు చేసి, నాలుగు వికెట్ల తేడాతో ట్రోఫీని కైవసం చేసుకుంది. తిరిగి ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ రెండు జట్లు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో దుబాయ్ వేదికగా గ్రూప్ స్టేజీలో పోటీ పడనున్నాయి.

### మొత్తం 118 సార్లు...

టీమ్‌ఇండియా, న్యూజిలాండ్ ఇప్పటి వరకు 118 మ్యాచుల్లో.. ముఖాముఖి తలపడ్డాయి. వీటిలో 60 మ్యాచుల్లో భారత్ విజయం సాధిస్తే... 50 మ్యాచుల్లో న్యూజిలాండ్ గెలిచింది. 7 మ్యాచుల్లో ఫలితం తేలలేదు. ఒక మ్యాచ్ మాత్రం టైగా ముగిసింది. స్వదేశంలో టీమిండియా 31 మ్యాచుల్లో, న్యూజిలాండ్ 26 మ్యాచుల్లో విజయం సాధించాయి. అదే న్యూజిలాండ్ గడ్డపై 14 మ్యాచుల్లో ఇండియా, 8 మ్యాచుల్లో కివీస్ గెలిచింది. తటస్థ వేదికల మీద జరిగిన మ్యాచుల్లో 15 భారత్ సొంతం చేసుకుంటే, 16 మ్యాచుల్లో న్యూజిలాండ్ గెలిచింది.

## భారత్ వల్లే మీకు జీతాలు

### ఇంగ్లండ్ మాజీలకు సునీల్ గావస్కర్ చురకలు



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇంగ్లండ్ సెమీస్‌కు చేరుకోలేకపోయింది. ఆ అక్కసును టీమ్‌ఇండియాపై వెళ్లగక్కడం మొదలుపెట్టారు ఇంగ్లండ్ మాజీలు. భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయ్‌లోనే జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సెమీస్‌కు చేరిన భారత్, న్యూజిలాండ్ గ్రూప్ స్టేజ్‌లో చివరి మ్యాచ్‌ను ఆదివారం ఆడనున్నాయి. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌కు జట్టును పంపేందుకు బీసీసీఐ అంగీకరించలేదు. దీంతో టీమ్‌ఇండియా మ్యాచ్‌లు దుబాయ్ వేదికగానే జరుగుతాయని టోర్నీకి ముందే ఐసీసీ స్పష్టంచేసింది. ఇంగ్లండ్ మాజీలు మాత్రం ఒకే ప్లేస్‌లో ఉంటూ మ్యాచ్‌లు ఆడటం భారత్‌కు ప్రయోజనకరంగా మారాయని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తప్పుబట్టాడు. ఇలాంటి కామెంట్లు చేయడం కంటే తమ సొంత జట్టు ప్రదర్శనపై దృష్టిసారిస్తే బాగుంటుందని హితవు పలికాడు. "ఇంగ్లండ్ రెండు మ్యాచుల్లో ఓడిపోవడంతో సెమీస్‌కు దూరమైంది. ఆ బాధను వేరే జట్లపై నెట్టేందుకు ప్రయత్నించడం సరికాదు. తొలుత మీ జట్టు లోపాలపై దృష్టిసారించండి. నేను చెప్పే విషయాలను అర్థం చేసుకొనే తెలివి వారికి (నాజర్ హుస్సేన్, మైక్ అథర్టన్) ఉందని అనుకుంటున్నా. ఇంగ్లండ్ ఎందుకు అర్హత సాధించలేకపోయిందనే దాని గురించి సమాలోచనలు చేయండి. అంతేకానీ, భారత జట్టుపై ఫోకస్ చేయాల్సిన అవసరం లేదు. మీ జట్టు ఆటగాళ్లు ఈ ఫలితాన్ని జీర్ణించుకోలేని మానసిక స్థితిలో ఉన్నట్లు అనిపిస్తోంది. వారిపై పెట్టుకొన్న అంచనాలను అందుకోవడంలో విఫలమైనట్లు అనిపిస్తోంది. అందుకే ఈ ఫలితాలపై విశ్లేషణ చేసుకోండి. జట్టును మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోండి. దేశం కోసం ఆడేటప్పుడు బాధ్యత కూడా చాలా ఎక్కువగా ఉంటుందని గ్రహించాలి. అంతేకానీ, 'భారత్‌కు అలాంటి అవకాశం వచ్చింది. మాకు మాత్రం రాలేదు' అని బాధపడక్కర్లేదు. దృష్టిపెట్టాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. అలాంటి యాటిట్యూడ్ మీకు అవసరం. నేను ఇంతకుముందే మీకు చెప్పాను. కానీ, మళ్లీ అలాంటి కామెంట్లే చేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు భారత్ అందించే సేవలు అద్భుతం. టాలెంట్‌పరంగానే కాకుండా ఆర్థికంగానూ వెన్నుదన్నుగా నిలుస్తోంది. టెలివిజన్, మీడియా హక్కుల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. వారికి దక్కుతోన్న సాలరీలు కూడా పరోక్షంగా భారత్ వల్లేనని అర్థం చేసుకోవాలి" అని గావస్కర్ వెల్లడించాడు.

## ఆ ఐసీసీ రూల్స్.. భారత స్పిన్నర్ల ఆధిపత్యానికి గండి : అశ్విన్



వన్డేల్లో ఐసీసీ తీసుకొచ్చిన నిబంధనలతో స్పిన్నర్లకు ముప్పు వాటిల్లిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఇప్పటికైనా ఆ రూల్స్‌ను తీసేయాలని.. లేకపోతే వన్డేల మనుగడ ప్రమాదంలో పడుతుందని అశ్విన్ ఆందోళన వ్యక్తంచేశాడు. తాజాగా జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచులపైనా అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "అఫ్గానిస్థాన్, ఇంగ్లండ్ మ్యాచ్‌కు ముందు నేను వన్డే ఫార్మాట్ గురించి కాస్త ఆందోళన పడ్డా. వన్డేల భవితవ్యం ఎలా ఉంటుందోనని ఆలోచించా. ఎందుకంటే టీ20లను చూసేందుకు ప్రేక్షకులు భారీగా వస్తున్నారు. నాలుగు గంటల్లోనే ఫలితం వచ్చేయడంతో చూసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు. ఇటీవల టెస్టులకూ ప్రేక్షకాదరణ బాగుంది. అఫ్గానిస్థాన్ వంటి టీమ్‌ల దేశవాళీ క్రికెట్‌లో మార్పులు తీసుకొస్తే టెస్టులు మరింత ఆసక్తికరంగా మారతాయి" అని అశ్విన్ తెలిపాడు.

### బ్యాటర్లకు అడ్వాంటేజ్..

"2013–14 సీజన్ వరకు వన్డేల్లో కేవలం ఒక్క బంతితోనే ఇన్నింగ్స్ ఆడించారు. ఎప్పుడైతే రెండు బంతులు వాడటంతోపాటు సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లను అనుమతించారో.. అప్పటి నుంచి స్పిన్నర్ల ఆధిపత్యానికి ముప్పు వాటిల్లింది. మరీ ముఖ్యంగా భారత స్పిన్ ఆధిపత్యాన్ని నాశనం చేసేందుకే ఇలాంటి రూల్స్ తెచ్చినట్లు అనిపిస్తోందనేది నా వ్యక్తిగత అభిప్రాయం. ఆట పైనా తీవ్ర ప్రభావం పడింది. రివర్స్ స్వింగ్ కనుమరుగవుతోంది. ఇక ఫింగర్ స్పిన్నర్ల ప్రభావం కూడా తగ్గిపోతోంది" అని భారత మాజీ క్రికెటర్ వ్యాఖ్యానించాడు.

## సెమీస్‌కు సౌతాఫ్రికా..

### ఇంగ్లాండ్‌పై అలవోక విజయం




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ కేవలం 38.2 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 29.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. డస్సెన్ 72 (87), క్లాసెన్ 64 (56) అర్ధ సెంచరీలు చేశారు. రికెల్టన్ 27 (25), మిల్లర్ 7(2) పరుగులు చేయగా.. స్టబ్స్ డకౌట్‌గా వెనుదిరిగాడు. జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు, రషీద్ ఒక వికెట్ తీశారు. తాజా విజయంతో దక్షిణాఫ్రికా సెమీస్ బెర్తును ఖరారు చేసుకోగా.. ఇప్పటికే సెమీస్ నుంచి వైదొలిగిన ఇంగ్లాండ్ తన చివరి లీగ్ మ్యాచ్‌నూ ఓటమితో ముగించింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 2.1 ఓవర్‌లో తొలి వికెట్ కోల్పోయింది. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్టబ్స్ డకౌట్ అయ్యాడు. ఎనిమిదో ఓవర్‌లోనూ ఆర్చర్ మరో వికెట్ (రికెల్టన్) తీశాడు. ఆ తర్వాత డస్సెన్, క్లాసెన్‌లు కలిసి జట్టును ముందుకు నడిపారు. ఇద్దరూ అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. మూడో వికెట్‌కు 127 పరుగులు జోడించారు. గెలుపు ముంగిట రషీద్ బౌలింగ్‌లో క్లాసెన్ క్యాచ్ ఔట్ అయినప్పటికీ.. సిక్స్‌తో మిల్లర్ మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు దక్షిణాఫ్రికా బౌలర్ల దెబ్బకు 130 పరుగుల్లోపే ఏడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్‌ను కెప్టెన్ జోస్ బట్లర్ (21), జోఫ్రా ఆర్చర్ (25) కాపాడేందుకు ప్రయత్నించారు. సౌతాఫ్రికా బౌలర్లు యాన్‌సెన్ 3, ముల్డర్ 3, కేశవ్ మహరాజ్ 2, కగిసో రబాడ, ఎంగిడి ఒక్కో వికెట్ తీశారు.

## ఇంకా ప్రజల చేతుల్లో మిగిలివున్న రూ.2 వేల నోట్లు.. విలువ ఎంతంటే?




దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయ్యింది. అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే ఏడాది అక్టోబర్ 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఇంకా రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్ఐబీ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/ డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంక్ తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపుర్, జమ్మూ, కాన్పుర్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి, నాగ్‌పుర్, దిల్లీ, పట్నా, తిరువనంతపురంలో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

## ఐపీఓకు బిగ్‌బ్యాస్కెట్.. త్వరలో క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలోకి ఎంట్రీ




ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బిగ్‌బాస్కెట్ పబ్లిక్ ఇష్యూకి రావాలని యోచిస్తోంది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఈ ప్లాట్‌ఫామ్ నిత్యావసర సరకుల నుంచి యాపిల్ ఐఫోన్ల వరకు అనేక వస్తువులను నిమిషాల్లోనే డెలివరీ అందిస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకొనేందుకు ప్రయత్నిస్తోంది. అందులోభాగంగానే ఐపీఓకు రావాలని చూస్తోంది. 2026 మార్చి నాటికి బిగ్‌బాస్కెట్ తన వ్యాపారాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం 35 నగరాల్లో ఉన్న తన సేవల్ని వచ్చే ఏడాది నాటికి 70కి పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. రానున్న 18 నుంచి 24 నెలల్లో పబ్లిక్ ఇష్యూకి (%ఖూూ%) వెళ్లాలని యోచిస్తోందని కంపెనీ సీఈఓ హరిమీనన్ తెలిపారు. తాజాగా ముంబయిలో జరిగిన రిటైల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఓ వార్తా సంస్థతో ఈ విషయాన్ని పంచుకున్నారు. త్వరలోనే క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలో అడుగుపెట్టనున్నట్లు తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సేవల్ని ప్రారంభించనున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. దేశీయ క్విక్ కామర్స్ పరిశ్రమ రెండంకెల వృద్ధిని నమోదు చేస్తోంది. స్విగ్గీ– ఇన్‌స్టామార్ట్, జొమాటో– బ్లింకిట్ వంటి సంస్థలు మహానగరాల్లో కేవలం 10 నిమిషాల్లో డెలివరీలు అందిస్తూ ఈ విభాగంలో ఉన్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటున్నాయి. అంతేకాదు మార్కెట్లో తమ వాటా పెంచుకొనేందుకు ఈ విభాగంలో పెట్టుబడుల్ని పెంచుతున్నాయి. మరోవైపు బిగ్‌బాస్కెట్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఫార్మా ప్రొడక్ట్స్, ఫ్యాషన్ విభాగంలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. క్విక్‌ఫుడ్ డెలివరీ విభాగం కూడా ఊపందుకుంటోంది.




## మెటా నుంచి ఏఐ యాప్..

### తాము సోషల్ మీడియాలోకి వస్తామన్న ఆల్టమన్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఓపెన్‌ఏఐ సంస్థ దూసుకెళ్తోంది. చాట్‌జీపీటీ చాట్‌బాట్ సేవలతో సంచలనాలు సృష్టిస్తోంది. ఈ విభాగంలో పోటీ ఇస్తున్న మెటా కూడా తన సేవల్ని మరింత మెరుగుపరచాలని చూస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా మెటా ఏఐ యాప్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోందన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అలాగైతే తామూ ఓ సోషల్‌మీడియా యాప్‌ను తీసుకొస్తామంటూ ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఓపెన్‌ఏఐ, మైక్రోసాఫ్ట్‌లానే.. మెటా కూడా ఏఐ చాట్‌బాట్ ప్రీమియం వెర్షన్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు సీఎన్‌బీసీ తన నివేదికలో వెల్లడించింది. రెండో త్రైమాసికంలో ప్రత్యేక యాప్ విడుదల చేయాలనుకుంటోందని పేర్కొంది. దీనిపై ఆల్ట్‌మన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఫేస్‌బుక్ ఏఐ యాప్‌ను తీసుకురావాలని చూస్తుంటే మేం కూడా సోషల్‌మీడియా యాప్‌ను తీసుకొస్తాం. అప్పుడు ఫన్నీగా ఉంటుంది" అని ఆల్టమ్‌మన్ పేర్కొన్నారు. అయితే ప్రత్యేక యాప్ విషయంపై మెటా నుంచి మాత్రం ఎలాంటి అధికారిక స్పందన లేదు. 2023లోనే మెటా ఏఐ సేవల్ని లాంచ్ చేసింది. ఇది ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా, ఇమేజ్ జెనరేషన్ సదుపాయాల్ని అందిస్తోంది. ఏఐ సేవల్ని మరింతమందికి చేరువ చేయడం కోసం తన ప్లాట్‌ఫామ్‌లైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, మెసేంజర్ సెర్చ్ బార్‌లలో ఈ కృత్రిమ మేధ సేవల్ని జోడించింది. మరోవైపు ఈ విభాగంలో సేవలు అందిస్తున్న ఓపెన్‌ఏఐ, గూగుల్ సంస్థలకు గట్టి పోటీ ఇవ్వాలని కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చూస్తున్నారు. అందులోభాగంగా ఏఐ మౌలిక సదుపాయాల కోసం ఈ ఏడాది 65 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని చూస్తున్నారు. మరోవైపు మెటా రియాలిటీ ల్యాబ్స్ కింద ఏఐ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోలపైనా పనిస్తోంది.

## అర్ధరాత్రి 2 గంటల వరకు మెయిల్స్‌కు రిప్లై

### తండ్రి గురించి ఆసక్తికర విషయం చెప్పిన ఆకాశ్





నాన్న పనితీరు తనకెంతో స్ఫూర్తినిస్తుందని ముకేశ్ అంబానీ తనయుడు, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఛైర్మన్ ఆకాశ్ అంబానీ వెల్లడించారు. ఈసందర్భంగా ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. "ఇప్పటికీ తనకొచ్చిన ప్రతీ మెయిల్‌కు సమాధానమిస్తారు. అందుకోసం అర్ధరాత్రి రెండు గంటల వరకు మేల్కొని ఉంటారు. నాలుగు దశాబ్దాలకు పైగా రిలయన్స్ అభివృద్ధి కోసం ఆయన పనిచేస్తూనే ఉన్నారు. ఇది 45వ ఏడాది. ఆ పనితీరే నాకు అత్యంత స్ఫూర్తినిస్తోంది" అని ముంబయి టెక్ వీక్ ఈవెంట్‌లో తన తండ్రి గురించి వెల్లడించారు. "అమ్మ కూడా అంతే. తనకు, నాకు క్రికెట్ అంటే ఇష్టం. టీవీలో మ్యాచ్‌లు చూస్తుంటాం. కానీ తను చాలా చిన్నచిన్న విషయాలు కూడా గమనిస్తుంది. అవి నాకు ఆశ్చర్యమేస్తుంటాయి. అన్నింటికీ మించి ఇద్దరిలోని అంకితభావం మిక్కిలి స్ఫూర్తి కలిగిస్తుంటుంది" అని అన్నారు. కుటుంబమే తనకు వర్క్–లైఫ్ బ్యాలెన్స్ గురించి నేర్పిందన్నారు. జీవితంలో పని, కుటుంబం తనకు అతిపెద్ద ప్రాధాన్యతలని, ప్రతిఒక్కరూ తమ ప్రాధాన్యాలను తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఒక ఉద్యోగి ఆఫీసులో పనిచేసే గంటల సంఖ్యను చూడనని, రోజువారీ పని నాణ్యతే తనకు ముఖ్యమని చెప్పారు.

### ఈశా, శ్లోక గురించి ఏమన్నారంటే..?

"ఈశా, నేను కవలలం. అందుకే మా ఇద్దరి మధ్య క్లోజ్‌నెస్ ఎక్కువ. కుటుంబ విలువలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం. నాకు ఇద్దరు పిల్లలు. వారితో గడిపేందుకు నా మనసు వెనక్కి లాగుతుంటుంది. శ్లోక భార్యగా రావడం నా అదృష్టం. ఆమె నన్ను ఎంతగానో అర్థం చేసుకుంటుంది" అని చెప్పారు. ఇదిలాఉంటే.. గత ఏడాది అంబానీ ఇంట వరుస వేడుకలు జరిగిన సంగతి తెలిసిందే. అప్పుడు వ్యాపార కార్యకలాపాలకు తాత్కాలిక విరామం ఇచ్చి, కుటుంబ సభ్యులంతా సందడి చేశారు. టెక్ వీక్ ఈవెంట్‌లో ఆకాశ్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధపై ముందుకు వెళ్లేందుకు 1000 మంది డేటా సైంటిస్టులు, రీసెర్చర్‌లు, ఇంజినీర్‌లతో కూడిన బృందాన్ని కంపెనీ ఏర్పాటు చేసిందన్నారు. దేశ ఏఐ ప్రయాణంలో భాగమయ్యేందుకు జామ్‌నగర్‌లో 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా కేంద్రాన్ని నెలకొల్పుతున్నట్లు తెలిపారు. గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూ)ను అందించేందుకు కంపెనీ యోచిస్తోందన్నారు. త్వరలో క్లౌడ్ పర్సనల్ కంప్యూటర్ తీసుకొస్తామన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జియో బ్రెయిన్ పేరుతో ఏఐ సూట్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆకాశ్ అంబానీ తెలిపారు.



## 'కన్నప్ప' కొత్త టీజర్ వచ్చేసింది

మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'కన్నప్ప'. ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్‌లాల్ వంటి అగ్ర నటులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. మోహన్‌బాబు నిర్మాత. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా సిద్ధమవుతోన్న ఈచిత్రం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా టీజర్ 2 విడుదల చేసింది. తిన్నడు పాత్రలో విష్ణు నటన ఆకట్టుకునేలా ఉంది. శివుడిగా అక్షయ్ కుమార్, పార్వతీ దేవిగా కాజల్ కనిపించారు. టీజర్ చివర్లో రుద్రగా ప్రభాస్ కనిపించి అలరించారు.

## కీరవాణి లైవ్ కన్సర్ట్ కోసం ఎదురుచూస్తున్నా : రాజమౌళి



ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి లైవ్ కన్సర్ట్ చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'నా టూర్ ఎం.ఎం.కె' పేరిట ఈ కన్సర్ట్ చేయనుండగా.. మార్చి 22న సాయంత్రం 7గంటలకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ ఈవెంట్ ప్రారంభం కానుంది. అయితే ఈ వేడుకను సక్సెస్ చేయాలని కోరుతూ ఆయన తమ్ముడు దిగ్గజ దర్శకుడు రాజమౌళి ఒక వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో అభిమానుల నుంచి సపోర్ట్‌ను కోరారు. మార్చి 22 కోసం నేను చాలా ఆతృతగా ఎదురుచూస్తున్నాను. ఎందుకంటే ఆరోజు అన్నయ్య ఎం.ఎం. కీరవాణి కన్సర్ట్ ఉంది. ఈ కన్సర్ట్‌లో నా సినిమాలోని పాటలతో పాటు ఆయన సంగీతం అందించిన పాటలను పాడనున్నారు.





## శ్రేయా ఘోషల్ ఎక్స్ ఖాతా హ్యాక్.. రెండు వారాలైనా అదే పరిస్థితి

ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ ఎక్స్ ఖాతా హ్యాక్‌కు గురైన విషయం తెలిసిందే. సుమారు రెండు వారాలైనా తన ఖాతా ఇంకా రికవరీ కాలేదని పేర్కొంటూ తాజాగా ఆమె ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. తన ఎక్స్ ఖాతాలో వచ్చే పోస్టులు, లింక్‌లను క్లిక్ చేయొద్దని అభిమానులకు సూచించారు. "ఫిబ్రవరి 13వ తేదీ నుంచి నా ఎక్స్ ఖాతా హ్యాక్‌కు గురైంది. ఈ విషయమై ఎక్స్ బృందాన్ని సంప్రదించేందుకు నేను నా శాయశక్తులా ప్రయత్నించాను. ఆటో జనరేటెడ్ రెస్పాన్స్‌లను మించి ఎలాంటి స్పందన వారి నుంచి నాకు రాలేదు. ఖాతాను డిలీట్ చేయాలనుకున్నా అదీ వీలుపడటం లేదు. ఎందుకంటే, లాగిన్ కావడానికి కూడా నాకు అవకాశం లేకుండా పోయింది. దయచేసి నా ఖాతాలో వచ్చే పోస్టులు, లింక్‌లను క్లిక్ చేయొద్దు. అదే విధంగా అందులో వచ్చే సందేశాలను ఏమాత్రం నమ్మొద్దు. అవన్నీ మోసపూరితమైనవి. నా ఎక్స్ ఖాతా రికవరీ అయిన వెంటనే నేనే ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేస్తూ.. ఆ విషయాన్ని మీ అందరికీ తెలియజేస్తాను" అని ఆమె రాసుకొచ్చారు.

## ప్రత్యేక పాత్రలతో అలరిస్తున్న సుప్రీత

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్‌ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్‌గా సినిమా చేస్తుంది. మొనీమద్యే అమర్ దీప్ హీరో గా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇక తాజాగా సురేఖావాణి సుప్రీత వెకేషన్స్ కు వెళ్లారు. అక్కడి నుంచి గ్లామరస్ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తున్నారు. సురేఖ వాణి, సుప్రీత ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. సుప్రీతా అందాలకు కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. తాజాగా సుప్రీతా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. తన అందాలతో కుర్రాళ్ళ మతిపోగొట్టింది ఈ చిన్నది. పింక్ కలర్ డ్రస్‌లో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్యూట్ ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

## కుమార్తె ఫొటోలు తొలగించిన అలియా..



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో అలియా భట్ ఒకరు. తాజాగా ఆమె తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తన కుమార్తె ఫొటోలన్నిటినీ ఇన్‌స్టా నుంచి తొలగించారు. ప్రస్తుతం ఈ విషయం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రాహాను పుట్టిన ఏడాది తర్వాత రణ్‌బీర్–అలియా అందరికీ పరిచయం చేశారు. 2023 క్రిస్మస్ రోజు రాహాను బయటకు తీసుకొచ్చి అభిమానులకు చూపారు. అప్పటినుంచి ఆమె ఫొటోలను తరచూ షేర్ చేస్తూనే ఉన్నారు. విహారయాత్రలకు వెళ్లినప్పుడు, విమానాశ్రయాల్లోనూ రాహా చేసే సందడిని పంచుకున్నారు. తాజాగా ఆమె వాటన్నిటినీ డిలీట్ చేశారు. గతేడాది క్రిస్మస్ రోజు దిగిన ఫ్యామిలీ ఫొటో మాత్రమే ఉంచారు. అందులోనూ రాహా ముఖం కనిపించడం లేదు. అలియా నిర్ణయాన్ని నెటిజన్‌లు గౌరవిస్తున్నారు. మద్దతు తెలుపుతూ కామెంట్స్ పెడుతున్నారు. రాహా మేలు కోసమే ఒక తల్లిగా అలియా ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. మంచి నిర్ణయం తీసుకున్నారని సమర్థిస్తున్నారు. ఇటీవల కూడా రాహాను ఫొటోలు తీయొద్దని అలియా ఫొటోగ్రాఫర్లకు సూచించిన విషయం తెలిసిందే. 2022లో ప్రేమ వివాహం చేసుకున్న అలియా – రణ్‌బీర్‌లకు అదే ఏడాది నవంబర్‌లో రాహా పుట్టింది. రాహా రాకతో తమ జీవితం ఆనందంగా మారిందని పలు సందర్భాల్లో ఈ జంట పేర్కొంది.



## వరుస ఛాన్స్‌లతో కావ్యథాపర్ బిజీ

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్‌లు అందుకుంది. కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది. బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది. క ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య.

## దక్షిణాదిలో నటిగా కొనసాగడం చాలా కష్టం.. ఎందుకంటే : జ్యోతిక



భిన్నమైన కథలు ఎంచుకుంటూ నటిగా కొనసాగుతున్నారు జ్యోతిక. తాజాగా 'డబ్బా కార్టెల్' అనే వెబ్‌సిరీస్‌తో పలకరించారు. ఈ సిరీస్ ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతిక మాట్లాడుతూ దక్షిణాది చిత్ర పరిశ్రమ గురించి కొన్ని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అవి వైరల్‌గా మారాయి. దక్షిణాది చిత్ర పరిశ్రమలో నటిగా కొనసాగాలంటే కష్టమని ఆమె అన్నారు. "నేను 28 ఏళ్ల వయసులోనే ఇద్దరు పిల్లలకు తల్లినయ్యాను. ఆ తర్వాత కూడా భిన్నమైన పాత్రలు చేస్తూ వరుస సినిమాల్లో నటిస్తున్నా. కానీ.. ఏ స్టార్ హీరో సరసన వర్క్ చేసే అవకాశం రాలేదు. కొత్త దర్శకులతో వర్క్ చేయడం చాలా పెద్ద సవాలు. ఆ రోజుల్లో కె.బాలచందర్ లాంటి అనుభవజ్ఞులైన దర్శకులు, పెద్ద నిర్మాతలు మహిళల కోసం సినిమాలు తీసేవారు. ఈ రోజుల్లో అలా ఎవరూ తీయడం లేదు. అగ్ర హీరోలతో సినిమాలు తీసేవారు మాత్రమే ఉన్నారు. మహిళా ప్రాధాన్య చిత్రాలు రావడం పూర్తిగా తగ్గిపోయింది. దానికి బడ్జెట్ ఒక కారణమైతే.. వయసు మరొకటి. మహిళల కోసం గొప్ప కథలు రాసేవారు తగ్గిపోయారు. దక్షిణాదిలో నటిగా కొనసాగడం చాలా కష్టం. ఎందుకంటే ఇక్కడ ఒంటరిగా పోరాటం చేయాల్సివస్తుంది" అని జ్యోతిక పేర్కొన్నారు. 1997లో 'డోలీ సజాకే రఖ్నా' సినిమాతో జ్యోతిక ఇండస్ట్రీలోకి వచ్చారు. 2003లో వచ్చిన ఠాగూర్‌తో తెలుగు పరిశ్రమకు పరిచయమయ్యారు. 2006లో నటుడు సూర్యను వివాహం చేసుకున్నారు. వీరిద్దరూ కలిసి ఏడు సినిమాల్లో నటించారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463